# అకాల వర్షంతో కకావికలం

## హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు

**మన తెలంగాణ/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మారిన వాతావరణ పరిస్థితుల కారణంగా హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో ఆదివారం కూడా వర్షం కురిసింది. దీంతో గత రెండు రోజులుగా వరుసగా వర్షాలు కురవడంతో వరి, ఇతర పంటలకు తీవ్ర నష్టం కలగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండడంతో వర్షం ధాటికి ధాన్యం తడిసి పోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. వర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయని ఆందోళన చెందుతున్నారు. కాగా తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఐదురోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది.

ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఈదురుగాలులు వీచి. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిశాయి. ఈ నెల 20న తేలికపాటి నుంచి మోస్తరు వర్ష పాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే ఈ నెల 22న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. 23న ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని వివరించింది. ఆదివారం పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిశాయి. కొన్ని చోట్ల ఈదురుగాలులు, గాలి వానకు పంటలు దెబ్బతినగా, హైదరాబాద్ సహా పలు పట్టణాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. కాగా పలు జిల్లాలో గాలివాన బీభత్సానికి పలుచోట్లు చెట్లు నేలకూలగా, కరెంట్ స్తంభాలు నేలకొరిగి పలుచోట్లు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి. వికారాబాద్ జిల్లాలో కురిసిన భారీ వర్షానికి రెండు చోట్ల పిడుగులు పడిన ఘటనలో ముగ్గురు మరణించారు. మృతి చెందిన వారిలో ఇద్దరు యాలాల్ మండలం జంటుపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్, లక్ష్మణప్పగా గుర్తించారు. మరొకరు ఇదే మండలంలోని బెన్నూరు గ్రామానికి చెందిన వెంకటయ్యగా తెలిపారు. తీవ్రంగా గాయపడిన మరొకరిని తాండూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. హైదరాబాద్ సహా పలు ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. హైదరాబాద్ నగరంలో ఆదివారం ఉదయం కొంత ఎండ ప్రభావం కనిపించినా సాయంత్రం నాలుగు గంటలకు నగరాన్ని నల్లటి మేఘాలు కమ్మి నగరంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షం కురిసింది. చింతల్, బాలానగర్, సుచిత్ర, జీడిమెట్ల, సూరారం, కుత్బుల్లాపూర్‌లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సికింద్రాబాద్, బేగంపేట్, ప్యారడైజ్, చిలకలగూడ, తిరుమలగిరి, అల్వాల్, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, జవహర్‌నగర్, కొంపల్లి, అమీర్ పేట్, ఎస్సార్ నగర్, సనత్ నగర్, పంజాగుట్ట, సోమాజిగూడ, బేగంపేట, ఎర్రగడ్డ, బాలా నగర్, ఫతేనగర్, తదితర ప్రాంతాల్లోనూ ఒక మోస్తరు వర్షం కురిసింది. వర్షపు నీరు రోడ్లపై నిలవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రధానంగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వాన పడటంతో చాలా చోట్ల రోడ్లు జలమయంగా మారాయి. గత రెండు రోజులుగా సాయంత్రం వేళ కురుస్తున్న ఈ వానల ధాటికి వాహనదారులకు ట్రాఫిక్ తిప్పలు తప్పటం లేదు. వాన కారణంగా నగరంలో చాలా రహదారులు జలమయమయ్యాయి.

పలుచోట్ల వర్షం దాటికి డ్రైనేజీలు పొంగిపొర్లడంతో పాటు వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ అధికారులు కూడా సూచనలు జారీ చేశారు. ప్రధానంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. దీంతోపాటు రోడ్లపై నీటి ఎద్దడిని తొలగించాలని జీహెచ్ఎంసీ అధికారులు సిబ్బందిని ఆదేశించారు. రానున్న మూడు రోజుల్లో రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, హన్మకొండ, జయశంకర్ భూపాలపల్లి, వికారాబాద్, మల్కాజిగిరి, భువనగిరి, జనగాం, వరంగల్, ములుగు, మహబూబాబాద్, మహబూబ్ నగర్, నారాయణపేట, నాగర్కు, వనకూల్ గద్వాల్, జోగులాంబ గద్వాల్, వనకూలీ గద్వాలలో వర్షాలు కురిసే అవకాశం ఉంది.

నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, కొత్తగూడెం. కాగా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ప్రజలకు టోల్ ఫ్రీ నంబర్లను అందుబాటులోకి తెచ్చింది. సంగారెడ్డి జిల్లా శివ్వంపేట తదితర ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షం కురవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన చెందుతున్నారు.

పొలాల్లో వరి పంట ఇంకా కోయవలసింది ఉన్నందున వర్షం దెబ్బకు అంతా నష్టం జరుగుతోందని రైతులు వాపోతున్నారు.

## పిడుగుపాటుకు ముగ్గురు మృతి

**మన తెలంగాణ/యాలాల;** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజక వర్గంలోని యాలాల మండల పరిధిలో గల బెన్నూరు, జుంటిపల్లి గ్రామాలలో ఆదివారం మధ్యాహ్నం 1.20 గంటల ప్రాంతంలో పడిన పిడుగు పాటుకు ముగ్గురు మృత్యువాత పడ్డారు. ఈ ఘటనకు సంబందించి ఆయా గ్రామాల ప్రజలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బెన్నూరు గ్రామానికి సంబందించిన గొల్ల వెంకన్న(63) ఆయన భార్య ఎల్లమ్మలు బెన్నూరు గ్రామ సివారులోని తమ పొలంలో ట్రాక్టర్ల ద్వారా కుప్పలుగా వేసిన ఎరువును పొలం మొత్తం చల్లడానికి ఉదయం 11.30 గంటలకు వారి పొలానికి చేరుకుని భార్య ఎల్లమ్మ ఎరువును గంపలో నిపి ఇవ్వగా వెంకన్న పొలంలో ఎరువును చల్లుతుండగా అదే రోజు మధ్యాహ్నం 1.20 గంటలకు ఉరుములు, మెరుపులతో కూడిన శబ్దం రాగా వెంకన్న భార్య భయంతో తన దగ్గర గల కుల్లను కప్పుకుని ఎరువు కుప్ప దగ్గరనే ముదురుకోగా వెంకన్న సమీపంలోనే పిడుగు పడటంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. 5 నిమిషాల వ్యవధిలో కోలుకున్న ఎల్లమ్మ భర్త వైపు చూడగా ఆయన విఘత జీవిగా పడివుండటాన్ని గమనించిన భార్య ఎల్లమ్మ బోరున విల పిస్తూ విషయాన్ని గ్రామస్తులకు చేర వేయగా గ్రామస్తులు ఘటనా స్థలానికి చేరుకుని మృతుని శవాని గ్రామంలోని ఆయన ఇంటికి చేర్చడంతో వ్వరిని ఒక్క మాట అనని మంచ్చి మనిషికి ఇలాంటి మరణం ఏంటని గ్రామం గ్రామమే శోక సముద్రంగా మారింది. అయితే మృతునికి ఒక కుమారుడు గలడని ఆ అబ్బాయికి పెండ్లి అయి ఇద్దరు పిల్లలు కూడ కలరని గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపారు.

కాగా జుంటిపల్లి గ్రామానికి సంబందించి మంగలి శ్రీనివాస్(37), కొనింటి లక్ష్మప్ప(29) అనే ఇద్దరు వ్యక్తులు గ్రామస్తుల వరి పొలంలో కూలీ పనికని వెళ్ళి పని చేస్తుండగా ఆదివారం రోజునే మధ్యాహ్నం 1.20గంటలకు పిడుగు పడి వారిద్దరు అక్కడికక్కడే, పొలంలోనే మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకుని యాలాల పోలీసులకు సమాచారం అందించగా అక్కడికి చేరుకున్న పోలీసులు గాయాలైన వ్యక్తిని చికిత్స నిమిత్తం తాండూరు జిల్లా ఆస్పత్రికి తరలించ్చారు. ఒకే రోజు సిడుగు పాటుకు గురై రెండు గ్రామాలలో ముగ్గురు మృతి చెందడం పై ఇరు గ్రామాల ప్రజలు శోక సముద్రంలో మునిగారు. అయితే పిడుగు పాటుకు గురై మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## నేటి నుంచి దోస్త్ వెబ్ ఆప్షన్లు

**మనతెలంగాణ/హైదరాబాద్ :** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల కోసం దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం కాగా, సోమవారం నుంచి వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ ప్రారంభం కానున్నది. దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునేందుకు ఈ నెల 30 వరకు అవకాశం కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 1,066 డిగ్రీ కళాశాలల్లో దోస్త్ ద్వారా ప్రవేశాలు నిర్వహిస్తున్నారు.

## మరిన్ని మల్టీ లెవల్ కార్ పార్కింగ్‌లు నిర్మించాలి

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**మనతెలంగాణ/హైదరాబాద్ :** పూర్తిస్థాయి ఆటోమేటెడ్, కంప్యూటరైజ్డ్ మల్టీ లెవల్ కార్ పార్కింగ్ (ఎంఎల్‌సిపి) పనులు దాదాపు పూర్తి కావడం పట్ల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. పిపిపి విధానంలో నాంపల్లి మెట్రో స్టేషన్ సమీపంలో ఈ మల్టీలెవల్ కారు పార్కింగ్‌ను నిర్మించాలని 2016/17లో నిర్ణయించామని, కానీ కొన్ని కారణాల వల్ల ఆలస్యమైన ఈ ప్రాజెక్టు ఎట్టకేలకు పూర్తికావచ్చిందని పేర్కొన్నారు. ఇటువంటి మల్టీలెవల్ కార్ పార్కింగ్ విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరింత ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ముఖ్యమైన జంక్షన్లు, మెట్రో స్టేషన్లు, కమర్షియల్ సెంటర్లకు సమీపంలో ఇలాంటివి మరిన్ని నిర్మిస్తుందని కెటిఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## నల్గొండ జిల్లాలో 47.5 కిలోల గంజాయి పట్టివేత

**మన తెలంగాణ/హైదరాబాద్ :** నల్గొండ జిల్లాల్లో పోలీసులు వాహన తనిఖీలు చేశారు. చిట్యాల మండలం వెలిమినేడు శివారులో లారీలో తరలి స్తున్న 47.5 కిలోల గంజాయిని పట్టుకున్నారు. ఒడిశా నుంచి హైదరాబాద్ తరలిస్తున్నట్లు గుర్తించారు. గంజాయి రవాణా చేస్తున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. కేజీ రూ. 10 వేలకు అమ్ముతున్నట్లు గుర్తించారు.

## బెజోస్ అంతరిక్ష రాకెట్ విజయవంతం

### వ్యోమగాములో తెలుగు తేజం గోపీచంద్

**వన్ హోర్న్ :** అమెరికాలో వ్యోమగామిగా ఎంపికైన 60 ఏండ్ల తరువాత ఓ నల్లజాతీయుడు ఎడ్ డ్వై ట్ తొలిసారిగా అంతరిక్ష యాత్రకు వెళ్లివచ్చారు. జెఫ్ బెజోస్‌కు చెందిన రాకెట్ కంపెనీ చేపట్టిన స్పేస్ యాత్రలో ఎడ్‌కు ఇప్పుడు అవకాశం కల్పించారు. అమెరికాకు జాన్ ఎఫ్ కెనెడీ అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఎడ్ ఎయిర్ ఫోర్స్ పైలట్‌గా విధుల్లో ఉన్నారు. నాసా తొలి అంతరిక్ష బృందంలో ఒక్కరిగా ఎంపికైన వారిలో ఎడ్ కూడా ఒక్కరు. అయితే 1963లో జరిగిన అంతరిక్ష యాత్రలో అనుకోని రీతిలో ఎడ్‌ను చేర్చలేదు. అప్పటి నుంచి అంతరిక్ష యాత్రకు ఎంపికైన జాబితాలో నిలిచిపోయిన వ్యక్తిగానే మారిన ఎడ్‌కు ఇప్పుడు తన 90వ ఏట ఇప్పుడు అవకాశం వచ్చింది. జెఫ్ బెజోస్ తలపెట్టిన బ్లూ ఆరిజిన్స్ అనుబంధ తొలి యాత్రలో భాగంగా ఆదివారం ఈ రాకెట్ న్యూషెఫర్డ్ 25 పశ్చిమ టెక్సాస్ నుంచి నింగికెగిసింది. మొత్తం ఆరుగురితో ఈ యాత్ర సాగింది. ఇందులో తెలుగు వ్యక్తి గోపీచంద్ తోటకూర కూడా ఉన్నారు. అయితే కేవలం పది నిమిషాలు స్పేస్‌లో ప్రయాణించి విజయవంతంగా సురక్షితంగా క్యాప్సూల్ స్థావరానికి చేరుకుంది. అంతరిక్షంలో కొద్దిసేపు భారరహిత స్థితిని అనుభవించి వీరంతా తిరిగి భువికి చేరారు. ఈ క్రమంలో ఈ వైమానిక పూర్వపు పైలట్ చిరకాల ఆకాంక్ష నెరవేరింది. తొట్టతొలిసారిగా ఓ తెలుగువాడు అంతరిక్షంలోకి వెళ్లి వచ్చాడు

## నేడు ఖమ్మంలో కెటిఆర్ పర్యటన

**మన తెలంగాణ/ఖమ్మం బ్యూరో:** ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించి, నిర్వహించనున్న ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని లోక్ సభలో పార్టీ నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో పార్టీ కార్యకర్తలను, నాయకులను, పట్టభద్రులను కోరారు. ఉదయం 10 గంటలకు ఇల్లం దు నియోజకవర్గంలో పర్యటించి, సింగరేణి జేకే గ్రౌండ్స్‌లో జరిగే పట్టభద్రుల ఓటర్ల సమావేశంలో పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం మధ్యా హ్నం 12 గంటలకు కొత్తగూడెం క్లబ్ లో జరిగే ని యోజకవర్గ పట్టభద్రుల ఓటర్ల సమావేశంలో పాల్గొని, పట్టభద్రుల నుద్దేశించి మాట్లాడతారని చెప్పారు. తర్వాత సాయంత్రం 4 గంటలకు ఖమ్మం ఎస్బిఐటి కాలేజ్‌లో జరిగే ఖమ్మం నియోజక వర్గానికి సంబంధించిన పట్టభద్రుల ఓటర్ల సమావేశం లో పాల్గొని, దిశా నిర్దేశం చేస్తారని నామ నాగేశ్వరరావు తెలిపారు. బ్యాలెట్ పేపర్ లోని మూడో నెం బర్ క్రమ సంఖ్యలో రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఇచ్చి గెలిపించాలని నామ గ్రాడ్యుయేట్ ఓటర్ల ను కోరారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వ చ్చిన ఉన్నత విద్యా వంతుడు రాకేష్ రెడ్డి అన్నారు. సేవ చేయాలనే ఉన్నత ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చిన రాకేష్ రెడ్డిని ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు.

## సోమ్లా నాయక్‌కు భట్టి పరామర్శ

**మన తెలంగాణ/ఖమ్మం:** హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఖమ్మం మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు సోమ్లా నాయక్ ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆది వారం పరామర్శించారు.ఈ సందర్భంగా సోమ్లా నాయక్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో అడిగి తెలుసుకున్నారు సోమ్లా నాయక్ కు మెరుగైన వైద్యాన్ని అందించాలని ఆయన ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తన సమాచారం అందించాలని వైద్యులను ఆదేశించారు.

## వర్షంలో తడుస్తూనే పొంగులేటి ప్రసంగం

**మన తెలంగాణ/ఖమ్మం బ్యూరో:** పొంగులేటి శీనన్న అంటే జనాలకు అమిత అభిమానం. ఆయన ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావిస్తా రు. మాటలోను, ఆచరణలోను వారికి ఇచ్చే ప్రాధాన్యం అలాంటిది మరి. ఆదివారం గూదూరు పాడు లో గ్రామస్తులతో సమావేశానికి రాగా.. చిరుజల్లు మొదలై.. క్రమంగా వాన పెరిగింది. అయినా.. ఆ వర్షంలో తడుస్తూనే మంత్రి పొంగులేటి ప్రసంగించారు.

తనకోసం వచ్చి.. ఎదురుచూస్తున్న గ్రామస్తులను నిరుత్సాహపరచకుండా.. వారి అభిమాన జల్లులో తడిసిమురిశారు.అనంతరం గొదుగు పట్టుకుని.. స్వయంగా జనాల వద్దకు వెళ్లి.. ఆప్యాయంగా పలకరించి, కరచలనాలు చేశారు. మీరు గ్రేట్ శీనన్నా.. అంటూ అంతా ఆనందంతో ఉప్పొంగారు.

**NOTICE**

**BEFORE THE NATIONAL COMPANY LAW TRIBUNAL BENCH -II AT HYDERABAD**
**COMPANY PETITION NO. 392/241/ HDB/2020**
**NEXT DATE OF HEARING: 11-07-2024**

To
Mr. Veeramachineni Prasanth, S/o Late Veeramachineni Ratnakar, H.No.1-2-30/3/ 601, Seetharama Enclave, Near Brundavan Colony, Nizampet Road, Hyderabad- 500085 .
...Respondent No. 7

In the above titled petition, Mr. Veeramachineni Prasanth the Respondent No.7 could not be served in the ordinary process. Hence, the Hon'ble NCLT Ordered Notice through substituted service vide its Order dated 26 -04-2024 in CP No. 392/241/HDB/2020 to Mr. Veeramachineni Prasanth, Respondent No. 7. In compliance thereof, Mr. Veeramachineni Prasanth should appear before the Hon'ble Tribunal in person or through his Counsel on 11-07- 2024 at 10.30 AM.

**By Order**
**Kethe Purna Chandra Rao, Advocate**
[Counsel for Pavuluri Raja Sekhar and Others] (Petitioners/Applicants)
503 SS Residency, Shanti Nagar, Masab Tank, Hyderabad-500028

Bank of Baroda
బ్యాంక్ ఆఫ్ బరోడా
**శేలబంగంపల్లి బ్రాంచి-500008**
ఫోన్ నం. 7993316568 / 8179751423
ఇ-మెయిల్: SERIL@bankofbaroda.com

**వాహన ఇ-వేలము సంక్షిప్త ప్రకటన**

రిటన్ తెలియజేయబడినది కుణ్యగోత్ర పైన్నుదు కారణమగా సెక్యూరిటీ ఇంటరెస్టుకు కలుగు ఇబ్బందుల క్రింద సంక్షిప్తంగా అభికారాంశ వివరాలు ఇవ్వబడినవి. దిగువ తెలుపబడినట్లు ఇందు పెర్కొనిన వాహనాలు బ్యాంక్ వారు తిరిగి స్వాధీనపరచుకొనబడినవి మరియు క్రింద తెలిపిన నిబంధనలకు లోబడి "షరతు ఏలా ఉంటే అది అలా వేలము ఏవి ఏలా ఉంటే అవి అలా" ప్రాతిపదికన వారాంతము వేలము చేయబడును.

దుణ్యగోత్ర పేరు & రుణదారుడు: శ్రీ ఆకరపడి ప్రవీణ్ కుమార్ రెడ్డి, & శ్రీమతి ఆకరపడి శ్రావణి, నివాసం ప్లాట్ నం. 65 & 66 ప్లాట్ నం. 001 హిల్స్ క్రెస్ట్ అపార్ట్‌మెంట్, సాయినాథ్ కాలనీ, ప్రశాంతినగర్, మణికొండ, హైదరాబాద్, తెలంగాణ - 500089.

| మొత్తం బకాయి | వాహన తయారీ & మోడల్ | రిజిస్ట్రేషన్ నెం. | రిజర్వు ధర | ధరావత్తు |
|---|---|---|---|---|
| 18.05.2024 నాటికి రూ. 4,50,202.64/- + వర్తించు వడ్డీ ఫీజు ఖర్చులు. | MARUTI CELERIO ZXI AMT (O) BSIV; MET GLISTENIG GREY; MOTOR CAR | TS07 GC1312 | Rs. 3,60,000/- | Rs. 36,000/- |

వేలం ప్రదేశం ఇ-వేలం https://bob.auctiontiger.net/ ద్వారా వేలం తేదీ: 29.05.2024, సమయం మా 02.00 గంటల నా 06.00 గం.ల వరకు. దిగ్బంధిత వాహనాలు బ్యాంక్ వారి వాహనములు తేదీ: 15.05.2024 నుండి 19.05.2024 వరకు ఉ. 10.30 గంటల నుండి సా. 04.00 గంటల వరకు ఉచితే వేలానికి ప్రత్యక్ష ప్రదర్శన చూడగలరు. ప్రైవేట్ సెక్యూరిటీ, సెక్యూరిటీ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నం. 484, రోడ్ నం. 82, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500033 వద్ద. సర్వీస్ టాక్స్ ఫోన్ లో సంప్రదించగలరు 19.05.2024 మా 12.30 గం.ల నుండి 04.00 వరకు. కేవలం ఫోన్ ద్వారా మాత్రమే అభ్యర్థన. మరిన్ని వివరాలకు కొరకు బ్యాంక్ వారి ఫోన్ నం. 7993316568 మరియు మొబైల్ నం. 8179751423 పై సంప్రదించగలరు.

తేదీ: 20.05.2024, ప్రదేశం: హైదరాబాద్. సంతకం / బ్రాంచ్ మేనేజర్, సిబిఓ, శేలబంగంపల్లి

**రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
Repco Home Finance
కార్పొరేట్ ఆఫీస్ : అలిగ్జాండర్ స్క్వేర్, నం. 2, (పాత నం. 34 & 35) 3వ అంతస్తు, సర్దార్‌పటేల్ రోడ్డు, గిండి, చెన్నై- 600032. ఫోన్: (044)-4210 6650,
ఇ-మెయిల్: publication@repcohome.com, వెబ్ సైట్ www.repcohome.com
**రుణగ్రహీతలకు/హామీదారులకు నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీస్

**క్ర.సం.1:** (బ్రాంచ్: పాల్కురుగూడ) రుణగ్రహీత: 1. శ్రీ కరుణాకర్ గౌడ్ అడిదాం, తండ్రి శ్రీ పారిశంకర్ రాజు, సహ-రుణగ్రహీత: 2. శ్రీమతి. మంజూలాల్, భర్త శ్రీ కరుణాకర్, ఇరువురి నివాసం: ప్లాట్ నెం. జి-2, మొదటి అంతస్తు, బ్లా హెచ్వన్, నర్సింహ నగర్ కాలనీ, మల్లాపూర్, హైదరాబాద్ - 500076, పోచారం: 3. శ్రీ లింగయ్య, తండ్రి శ్రీ పి.సత్యంచారి, ఇం.నెం.8-2-68/7, అంబేద్కర్ విగ్రహం దెగుల, అర్బన్ ఎస్టేట్, వై జంక్షన్, కర్మన్‌ఘాట్, సరూర్‌నగర్, హైదరాబాద్-500079. డిమాండ్ నోటీస్ తేదీ: 12.02.2024, ఎన్పీఏ తేదీ: 29.10.2023. ఇబ్బందులకు కొనుగోలు పథకం క్రింద తేదీ: 29.10.2015 గల రుణ ఖాతా నెం. 16718710005805 సంబంధించి రూ.20,00,000/-లు మంజూరు చేయబడినవి. బకాయి మొత్తం: రూ. 19,50,117/- మరియు 12.02.2024 నుండి రాసిపై తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలు.
ఆస్తి వివరణ: రంగారెడ్డి జిల్లా (అర్బన్) నెం.4 క్రింద కవర్ చేయబడి ఉన్నది, కాప్రా మున్సిపాలిటీ క్రింద, ఉప్పల్ మండలం, మల్లాపూర్ గ్రామం, సర్వెంట్ నగర్ కాలనీ వద్ద ఉన్న సర్వే నెం.లు 177/1, 179 మరియు 180లోని ప్లాట్ నెం.లు 66 మరియు 68/ఎలలో 572 చ.గ.లలో 70 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు సింగిల్ బెడ్‌రూంతో 100 చ.అ.ల ఒక కార్ పార్కింగ్ మరియు కామన్ ఏరియాలతో కలుపుకొని 1228 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో "జూ హెచ్వన్" లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో నెం. జి-2 గల నివాస ఫ్లాట్ చూపబడ్డది. సరిహద్దులు: ఫ్లాట్ జి-2 సరిహద్దులు: తూర్పు: కారిడార్, దక్షిణం: మెట్లు, కారిడార్ మరియు ఫ్లాట్ నెం.జి-1, పశ్చిమ: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం. ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: 25 వెడల్పు రోడ్డు, దక్షిణం: 30 వెడల్పు రోడ్డు, పశ్చిమ: 25 వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం.65.

**క్ర.సం.2:** (బ్రాంచ్: హైదరాబాద్) రుణగ్రహీత: 1. శ్రీ గుండమనేని అభిలాష్, తండ్రి గుండమనేని నరసింగ రావు, డి.నెం.1-5-1053, ఫ్లాట్ నెం.02, గ్రౌండ్ ఫ్లోర్, ప్రియాంక మాన్షన్, ఫాదర్ బాలయ్య నగర్, ఓల్డ్ అల్వాల్, మల్కాజిగిరి, హైదరాబాద్-500015 మరియు మెస్సర్స్ శ్రీ సాయి బాలాజీ మిల్స్ సిద్దిఖ్యూస్, ఇం.నెం. 3/27, ఆర్.టి.సి.కాలనీ, మంబోత్ పైప్ లైన్ రోడ్, రంగారెడ్డి నగర్, హైదరాబాద్-500050. మరియు ఇం.నెం.2-113/2/3, ఎస్.ఎస్.వి. సూజల్ లేన్, ఇంజినీర్స్ ఎన్క్లేవ్, మల్లికార్జున నగర్, రంగారెడ్డి నగర్, హైదరాబాద్-500050. సహ-రుణగ్రహీతలు: 2. శ్రీ గుండమనేని నరసింగరావు తండ్రి నారాయణరావు, డి.నెం. 1-5-1053, ఫ్లాట్ నెం.02, గ్రౌండ్ ఫ్లోర్, ప్రియాంక మాన్షన్, ఫాదర్ బాలయ్య నగర్, ఓల్డ్ అల్వాల్, మల్కాజిగిరి, హైదరాబాద్ 500015 మరియు ఇం.నెం. 3/27, ఆర్.టి.సి.కాలనీ, మంబోత్ పైప్ లైన్ రోడ్, రంగారెడ్డి నగర్, హైదరాబాద్-500050 మరియు ఇం.నెం. 2-113/2/3, ఎస్.ఎస్.వి.సూజల్ లేన్, ఇంజినీర్స్ ఎన్క్లేవ్, మల్లికార్జున నగర్, రంగారెడ్డి నగర్, హైదరాబాద్ 500050. 3. శ్రీమతి గుండమనేని శోభ భర్త గుండమనేని నరసింగరావు, డి.నెం: 1-5-1053, ఫ్లాట్ నెం.02, గ్రౌండ్ ఫ్లోర్, ప్రియాంక మాన్షన్, ఫాదర్ బాలయ్య నగర్, ఓల్డ్ అల్వాల్, మల్కాజిగిరి, హైదరాబాద్-500015 మరియు ఇం.నెం.2-113/2/3, ఎస్.ఎస్.వి. సూజల్ లేన్, ఇంజినీర్స్ ఎన్క్లేవ్, మల్లికార్జున నగర్, రంగారెడ్డి నగర్, హైదరాబాద్-500050. పోచారం: 4. శ్రీ ఉమ్మడి పాలేటి తండ్రి ఉమ్మడి భాస్కర్, ఇం.నెం.2-15, తొగుట మండలం, తొగుట, తొగుట, మెదక్- 502372 మరియు మెస్సర్స్ పాలేట్ ప్రాప్ మెర్చంట్, 2-15, తొగుట మండలం, మెదక్ 502372. డిమాండ్ నోటీసు తేదీ: 15.02.2024, ఎన్పీఏ తేదీ: 29.10.2023. ఇబ్బందులకు కొనుగోలు పథకం క్రింద తేదీ: 11.02.2019 గల రుణ ఖాతా నెం. 13818700032233 సంబంధించి రూ.14,40,000/-లు మంజూరు చేయబడినవి. బకాయి మొత్తం: రూ. 14,79,234/- మరియు 13.02.2024 నుండి రాసిపై తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలు.
ఆస్తి వివరణ: అవుదు రంగారెడ్డి జిల్లా, మల్కాజిగిరి మండలం, ప్రస్తుతం నూతనంగా ఏర్పడిన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, అల్వాల్ మండలం, అల్వాల్ సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, అల్వాల్ గ్రామం, ఓల్డ్ అల్వాల్, ఫాదర్ బాలయ్య నగర్ వద్ద ఉన్న సర్వే నం.593లోని ఫ్లాట్ నెం.58లో 1-5-1053/2 గల ఇంటి అవరణముపై స్థిరాంతరమైన నిలువబడే భవనములోని 33.4 చ.గ.ల లేదా రాసికి సమానమైన 27.92 చ.మీ.ల విస్తీర్ణం గల భూమి అవిభాజ్య వాటాతో పాటు కామన్ ఏరియాలతో కలుపుకుని 617 చ.అ.ల విస్తీర్ణమైన గల ప్లింత్ ఏరియా, సర్వే నెం.593లోని ఫ్లాట్ నెం.58లో గ్రౌండ్ ఫ్లోర్‌లోని నివాస ఫ్లాట్ న